# పత్రికా ప్రకటన

చెన్నైకి చెందిన జయచంద్రన్ అను వ్యక్తి కేంద్ర ప్రభుత్వం వారు రద్దు చేసిన చెలామణిలో లేని పాత కరెన్సీ 5,00,00,000 (అక్షరాల ఐదు కోట్లు రూపాయలు) తను వద్ద ఉంచుకొని వాటిని వైట్ కరెన్సీగా మార్చుకొనే క్రమములో గతములో 3 కోట్ల రూపాయలు వేరే వ్యక్తుల ద్వారా మార్చగా అవతలి వారు నకిలి కరెన్సీ ఇవ్వగా అతను మోసపోయినట్లుగా గ్రహించి తన వద్ద మిగిలి ఉన్న 2 కోట్ల రూపాయలు పాత కరెన్సీ ఈ సారి జాగ్రత్తగా మార్చాలని తనకు తెలిసిన తమిళనాడు రాష్ట్రం కల్‌కుచి జిల్లా తిరువత్‌కూర్ టౌన్‌లో జ్యూయలరీ షాపు నిర్వాహకుడైన రమేష్ జైన్ అను తన స్నేహితుని ద్వారా ప్రస్తుతం చెన్నైలో ఇంజనీరింగ్ చదువుతున్న జుతిగ నాగేశ్వరరావు అలియస్ మున్నా, ఏనుగ రామమూర్తి అలియస్ రాము అను వారిని పరిచయం చేసుకొని తన వద్ద ఉన్న పాత కరెన్సీని వైట్ కరెన్సీగ మార్చాలి, అలా చేసినందుకు మీకు ఒక్కక్కరికి 2 లక్షలు డబ్బులు ఇస్తానని చెప్పాడు. దానికి నాగేశ్వరరావు పాత కరెన్సీని నాకు తెలిసిన వారి ద్వారా వైట్ కరెన్సీగా మారుస్తానని చెప్పి కృష్ణాజిల్లా మచిలీపట్నంకు చెందిన జంగాల ఎలక్ట్రానిక్స్ ఓనరు అయిన జంగాల ఉషా శ్రీనివాసారావును సంప్రదించగా విజయవాడలో తెలిసిన వారు ఉన్నారు. 75-25 శాతం చొప్పున పాత కరెన్సీని మార్పిస్తాను విజయవాడ రమ్మన్నాడు. బ్లాక్ కరెన్సీ కోటిరూపాయలు మార్చడానికి ఇవ్వమని జయచంద్రన్‌ను అడుగగా అతను గతంలో తాను నష్టపోయిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ష్యూరిటి అడిగినాడు. అప్పుడు సురేష్ అను వ్యక్తి యొక్క షిఫ్ట్ కారు TN10Y6271 డాక్యుమెంట్స్ హామిగా పెట్టి జయచంద్రన్ దగ్గరనుండి కోటిరూపాయలు పాత కరెన్సీ తీసుకొని ది. 11.07.2017 వ తేది రాత్రి నాగేశ్వరరావు, రామమూర్తి, రమేష్ అను ముగ్గురు కలిసి చెన్నై నుండి బయలు దేరి ది 12.07.2017వ తేది ఉదయం విజయవాడ వచ్చినారు. విజయవాడ బస్టాండులో దిగిన తరువాత బందరుకు చెందిన జంగాల శ్రీనివాసరావుని సంప్రదించగా తాను వేరే పనిలో ఉన్నట్లు వీలు చూసుకొని మళ్ళీ కలుస్తానని చెప్పాడు. అప్పుడు నాగేశ్వరరావు తనకు తెలిసిన రావులపాలెంకు చెందిన సీతారామయ్యకు చెప్పగా అతను కారు పంపినాడు ముగ్గురు కలిసి పాత కరెన్సీతో సహా రావులపాలెం వెళ్లినారు. అక్కడ వైట్ కరెన్సీ ఇచ్చే పార్టీని సంప్రదించగా వారు ఇప్పుడు కుదరదు అని చెప్పి విజయవాడలో వేరే పార్టీ ఉంది వెళ్ళమని చెప్పగా మరల ముగ్గురు విజయవాడ చేరుకున్నారు. విజయవాడ బస్టాండ్‌లో బాలాజీ హోటల్ వద్ద జంగాల శ్రీనివాసరావుని కలుసుకున్నారు. శ్రీనివాసరావుతో మాట్లాడిన తరువాత రమేష్ తనకు రిజిస్ట్రేషన్ పని ఉంది అని చెన్నై వెళ్లిపోయాడు. శ్రీనివాసరావు ఫైనాన్స్ కంపెనీలో పని ఉందని వైజాగ్ వెళ్లిపోయాడు. తరువాత నాగేశ్వరరావు, రామ్మూర్తి, సీతారామయ్య కలిసి తిరిగి రావులపాలెం వెళ్ళి ది. 13.07.2017 వ తేది సాయంత్రం రావులపాలెంకు చెందిన సీతరామయ్య కాకినాడలో వైట్ కరెన్సీ పార్టీవారు ఉన్నారని చెప్పగా అందరూ కలిసి కాకినాడ వెళ్లినారు అక్కడ వైట్ కరెన్సీ పార్టీ వారిని కలువగా వారు ఇప్పుడు అవదు, కొంత సమయం కావాలని కోరినారు. వారు మరల రావులపాలెం వచ్చి ది. 14.07.2017 వ తేదిన ఉదయం ఖమ్మం వెళ్ళి అక్కడ కరెన్సీని మార్చడానికి ప్రయత్నించగా కుదరలేదు. అదేరోజు రాత్రి విజయవాడకు వచ్చి శ్రీనివాసరావుకి ఫోన్ చేసి ఇక్కడ పని జరగడం లేదు తిరిగి చెన్నై వెళ్ళి పోతామని చెప్పారు. అప్పుడు

శ్రీనివాసరావు తనకు తెలిసిన వైట్‌కరెన్సీ ఇచ్చే పార్టీ ఉన్నారని మీరు బ్లాక్ మని తీసుకొని రామవరప్పాడు పంచాయితీ ఆఫీసు వద్ద నున్న నరేంద్ర ఇంటికి వెళ్ళమన్నాడు. శ్రీనివాసరావు చెప్పినట్లు నాగేశ్వరరావు రామూర్తి పాత కరెన్సీతో నరేంద్ర ఇంటికి వెళ్ళినారు. నరేంద్ర వారికి ఉండటానకి వసతి ఏర్పాటు చేసాడు. వారు నరేంద్ర ఇంటిలోనే ఉండి కరెన్సీని మార్చడానికి ప్రయత్నం చేసినారు. జంగాల శ్రీనివాసరావు తనకు తెలిసిన సునీత విజయజ్యోతి అనువార్లకు వైట్ కరెన్సీ పార్టీ ఉంటే చూడమనీ అందుకు తగ్గ ప్రతిఫలం 5 శాతం ఇస్తానని చెప్పాడు. ఆ ఇద్దరు మహిళలు దానికి అంగీకరించి వైట్ కరెన్సీ పార్టీని వెతికే పనిలో ఉండి వేమూరి సునీత తనకు తెలిసిన నిర్మలా దేవికి విషయం చెప్పగా ఆమె సరేనని వాయునందనరావు, సుదాకరరావు అను వ్యక్తులకు చెప్పినారు. ది. 16.07.2017వ తేదిన అందరు కలిసి సునీత ఇంటికి వెళ్ళగా సునీత అక్కడికి నాగేశ్వరరావును రామ్మూర్తిని పిలిపించి పాతకరెన్సీ కోటిరూపాయలు చూపించినది. ఆ కరెన్సీని చూసి వాయునందనరావు రేపు ఉదయం పార్టీని తీసుకువస్తానని వెళ్ళిపోయినారు. ఈ రోజు అనగా ది. 18.07.2017 వ తేది మధ్యాహ్నం 3.00గం॥ల సమయంలో రామవరప్పాడు సాయిమోడల్ విలేజ్‌లో నివాసం ఉండే వేమూరి సునీత ఇంటిలో ఆమెతో పాటు నాగేశ్వరరావు, రామ్మూర్తి, వాయునందనరావు, శ్రీనివాసరావు, నరేంద్ర, నీలిమాదేవి, సుదాకర్, విజయజ్యోతి అనువారు కేంద్ర ప్రభుత్వం వారు రద్దు చేసిన పాత కరెన్సీ కోటిరూపాయలను (అన్ని 1000/- నోట్లు) 75-25 శాతం కమిషన్ పద్దతిలో చట్ట విరుద్ధంగా వైట్ కరెన్సీలోకి మార్చుటకు ప్రయత్నించుచుండగా సమాచారం అందుకున్న పోలీసువారు ఆ ఇంటి పై దాడి చేసి పట్టుకొనగా జంగాల శ్రీనివాసరావు, నరేంద్ర అనువారు పారిపోయారు మిగిలిన నిందితులు నాగేశ్వరరావు, రామ్మూర్తి, వాయునందనరావు సునీత, నిర్మలాదేవి, సుదాకర్, విజయజ్యోతి అనువారిని అరెస్టు చేసి వారివద్ద నుండి కోటిరూపాయలు రద్దు చేయబడిన కరెన్సీ, సెల్ ఫోనులు 6 స్వాధీన పరుచుకోవడమైనది.

**Seized Property -** Old Currency 1 Crore (1000 Notes)
**Cell Phones** - 6
**Accused Names**
1. Juthika Nageswara Rao @ Munna aged 20, Native of Velpur, West Godavari, presente at T Nagar, Cheenai.
2. Yenuga Rama Murthy @ Ramu aged 37, T Nagar, Chennai.
3. Ramesh Jain aged 40, Tiruvakthur, Kalkuchi Dist, Tamilnadu (Absconding).
4. Jayachandran aged 42, Ankur Constructions and chits & Finance, Purashavakam, Chennai (Absconding).
5. Jangala Usha Srinivasa Rao aged 37, Jangala Electronics, Machilipatnam (Absconding).
6. Narendra Near Panchayat Office, Ramavarappadu, Vijayawada (Absconding).
7. Vemuri Sunitha W/o. Gangadhar (Late) aged 48, Sai Model Village, BG-16, B-Block, Ramavarappadu, Vijayawada.
8. Tirupathi Nirmala Devi W/o. Chinna aged 43, Kurmayya Street, Near Vijayatalkies, Vijayawada.
9. Pasupuleti Vayunandana Rao S/o. Apparao aged 65, Maruthi Nagar, Vijayawada.
0. Chekka Sudhakar S/o. Chenaiah aged 41, Old Ayodya Nagar, Vijayawada.
11. Sonti Vijaya Jyothi W/o. Narayana aged 35, Chilakalapudi, Machilipatnam.

Station House Officer,
Patamata, PS